# బి.ఎస్.ఎన్. మూర్తి కి జెఎన్‌టియుకె డాక్టరేట్



కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.ఎస్.ఎన్.మూర్తి సిద్ధాంత వ్యాసం "స్టడీ ఆఫ్ ద డైనమికల్ బిహేవియర్ ఆఫ్ సర్టెయిన్ నాన్ లీనియర్ బయో మ్యాథమెటికల్ మోడల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు గణిత విభాగంలో లభించినది. బి.ఎస్.ఎన్.మూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని హైదరాబాద్ జెఎన్‌టియుహెచ్‌లోని జెఎన్‌టియుహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గణిత విభాగం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా.ఎం.ఎ.ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.ఎస్.ఎన్.మూర్తి సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ హ్యూమానిటీస్ & బేసిక్ సైన్సెస్ (హెచ్‌బిఎస్) విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# లక్ష్మీ శిరీషకు జెఎన్‌టియుకె డాక్టరేట్ అవార్డు



కాకినాడ రూరల్ (నిఘా విలేకరి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.లక్ష్మి శిరీష సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ & పెర్ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఆల్గోరిథమ్ ఫర్ ఇమేజ్ స్టెగనోగ్రఫీ" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. బి.లక్ష్మి శిరీష తన సిద్ధాంత వ్యాసాన్ని అనంతపురంలోని జెఎన్‌టి యూనివర్శిటీ అనంతపురం ఆ ఉపకులపతి ప్రొ.ఎస్.శ్రీనివాసకుమార్ మరియు గుంటూరు జిల్లా బాపట్లలోని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.చంద్రమోహన్ ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.లక్ష్మి శిరీష విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.